అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
శుక్రవారం 27 జనవరి 2023

కలెక్టర్, ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు

- ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగు రామన్నను గురువారం కలిశారు. ప్రెస్‌క్లబ్ కన్వీనర్ వై.సుధాకర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో కలిసిన జర్నలిస్టులు అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఆ దిశగా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ రమేష్ రాథోడ్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు బేత రమేష్, మెడపట్ల సురేష్, షేక్ మోయిజ్, సిడాం రవి, కలాల అభిలాష్, వినోద్, సంద సురేష్, గాజరి శ్రీకాంత్ తదితరులున్నారు.

గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-నస్పూర్



నస్పూర్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న బొమ్మెన రాజేందర్ స్వస్థలం లక్షెట్టిపేటలో గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతిమ కార్యక్రమాలకు రూ.20వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డీటీసీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టాక్సీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ సూచించారు. గురువారం ఏక్తా టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిటిసి హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను చాటి చెప్పేలా వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల డిటిసి అభినందనలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా ఉంటూ భవిష్యత్తులో ఇటువంటి మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఇలియాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు షేక్ ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి రషీద్ ఖాన్ పాల్గొన్నారు.

ఎస్ఐని వరించిన అవార్డు



నవతెలంగాణ - దహెగాం

నక్సల్స్ ప్రభావిత ప్రాంతమైన మండలంలో ఉత్తమ విధులు నిర్వర్తించి డీజీపీ చేత ప్రశంసలు పొందిన ఎస్ఐ సనత్‌కుమార్‌కు ఎస్పీ సురేష్‌కుమార్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు శాంతియుతమైన వాతావరణం కల్పించడంతో పాటు సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని సూచించారు.

రెబ్బెన : దేవర వినోద్ యువసేన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలకు గాను ఇందిరానగర్ గ్రామ కనక దుర్గాదేవి మహంకాళీ ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఎస్పీ సురేష్‌కుమార్ చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు



నవతెలంగాణ-హాజీపూర్

74వ గణంత్ర దినోత్సవం సందర్భంగా సబ్బపెల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, మండల కార్యదర్శి చెవుటు మల్లేష్ బహుతులు అందజేశారు.

కన్యకాపరమేశ్వరి ఆలయానికి భూమిపూజ

నవతెలంగాణ-బెజ్జూర్

మండల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం వసంత పంచమి సందర్భంగా వేదమంత్రోచ్చరణలతో భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బారెగూడెం సర్పంచ్ సంతోష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు రాచకొండ శ్రీవర్ధన్, పుల్లూరి సతీష్, తంగడిపల్లి మహేష్, రేణిగుంట్ల పెంటయ్య, మిర్యాల వెంకటరమణ, మద్దర్ల వెంకన్న, రాచకొండ నగేష్, భోగ శంకరయ్య, మురళీ, నేరెళ్ల సత్తయ్య, రేణిగుంట్ల అనిల్, రాజ్‌కుమార్, మిరియాల ప్రశాంత్, టి నేలేష్ పాల్గొన్నారు.

గంజాయి తాగుతున్న ముగ్గురిపై కేసు

నవతెలంగాణ-జన్నారం

మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ముందు అటవీ ప్రాంతంలో గంజాయి తాగుతున్న కామెర నగేష్, పవన్, దుర్గం సాయిని పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.సతీష్ తెలిపారు. వీరితో పాటు అక్కడే ఉన్న అనుమానితులను అదుపులోకి తీసుకొని వారి బ్లడ్, యూరిన్ శాంపిల్స్ ఆసుపత్రికి పంపామన్నారు. గంజాయి తాగడం, అమ్మడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న దుర్గం సాయి ఏజెన్సీ ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్టు గుర్తించామన్నారు. వీరి వద్దనుండి 100 గ్రాముల గంజాయి, రూ.3వేల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో గురువారం వసంత పంచమి పురస్కరించుకొని సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి కొలిపాక వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా 30 మందికి అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్, పూజారి తిరుపతి సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురోహితుడు మధుకర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పసన్నాంజనేయ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

దహెగాం : మండలంలోని బీబ్రా గ్రామ పంచాయతీ పరిధిలో గల దేవాజీగూడెం గ్రామంలో గురువారం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ చేశారు. వేదపండితులు బాచంపల్లి కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండ కృష్ణమూర్తితో పాటు గ్రామ పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నిరాడంబరంగా గణతంత్ర వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్లు
- హాజరైన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు
- ఉత్తమ అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు
- కనిపించని సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. పరేడ్ మైదానాల్లో కాకుండా ఆయా జిల్లాల కలెక్టరేట్ ప్రాంగణాల్లోనే ఈ వేడుకలు నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ జెండా ఎగురవేయగా.. జడ్పీ చైర్మెన్ రాథోడ్ జనార్ధన్, ఎమ్మెల్యే జోగు రామన్న, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు రిజ్వాన్‌భాషాషేక్, నటరాజ్ హాజరయ్యారు. నిర్మల్ జిల్లాలో కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ జెండా ఎగురవేయగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు విజయలక్ష్మీ, ఎస్పీ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లాలో కలెక్టర్ భారతిహోళికేరీ జెండాను ఆవిష్కరించగా ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో కలెక్టర్ రాహుల్‌రాజ్ జెండా ఎగురవేయగా..ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్‌బాజ్‌పాయ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆయా శాఖల అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. ప్రతి ఏటా ఉండే సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ శాఖల శకటాలు, స్టాళ్ల ప్రదర్శన కనిపించలేదు.

ప్రజల సహకారంతో సమగ్ర అభివృద్ధి : ఆదిలాబాద్ కలెక్టర్ సిక్తా పట్నాయక్

అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారుల సమన్వయం, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలో అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అనీమియా సమస్యను తగ్గించడం జరిగిందని తెలిపారు. మన ఊరు- మన బడి కార్యక్రమం కింద మొదటి దశలో 237 పాఠశాలల్లో పనులు చేపట్టడం జరిగిందని, 37 మోడల్ పాఠశాలలుగా గుర్తించి మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేసినట్లు వివరించారు. వారం పది రోజుల్లో ప్రారంభం చేయడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో 33 బృందాలతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రతి రోజు సుమారు 5500 మందికి స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలను అందజేస్తున్నామని చెప్పారు. ప్రిస్క్రైబ్డ్ అద్దాలు త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో అమలు పరుస్తున్నామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జిల్లాలో ఐక్యంగా జీవిస్తున్నామని, స్వాతంత్ర్య ఫలాలను మనం అనుభవిస్తున్నామని తెలిపారు. ఆదిలాబాదు శాసన సభ్యులు జోగు రామన్న మాట్లాడుతూ సమాజానికి అవసరమైన కార్యక్రమాలను తెలంగాణ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తోందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రశంసలు పొందుతున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్పీ డి.ఉదయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతోనే జిల్లాలో శాంతి భద్రతల పర్యవేక్షణ జరుగుతున్నదని కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాల ప్రశంసలు పొందుతున్నామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా 100కు డయల్ చేయాలని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రాజశేఖర్, అదనపు కలెక్టర్లు రిజ్వాన్ బాషా షేక్, ఎన్.నటరాజ్, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీజ, ఏఎస్పీ హర్షవర్ధన్, ఆర్డీఓ రమేష్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జాతీయ పతాకావిష్కరణ నిర్వహించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. కలెక్టరేట్ భవనంపై అదనపు కలెక్టర్ ఎన్.నటరాజ్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌ఓ అరవింద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



బాసర క్షేత్రానికి వసంత శోభ

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దంపతులు, ఎమ్మెల్యే
- ఆలయాన్ని అభివృద్ధి పరుస్తాం : మంత్రి

నవతెలంగాణ-బాసర

దక్షిణ భారతదేశంలో పసిద్ధి పుణ్యక్షేత్రమైన సరస్వతిదేవి సన్నిధి గురువారం వసంత శోభనను సంతరించుకుంది. తెలుగు రాష్ట్రాల నుండే కాక మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. తెల్లవారుజాము మూడు గంటలకు అక్షరాభ్యాస మండపాలలో ఆలయ అర్చకులు అక్షరాభ్యాసలను ప్రారంభించారు. తెల్లవారుజాము నుంచే చిన్నారులతో భక్తులు అక్షరాభ్యాస క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయ ఉన్నత అధికారులు నిర్లక్ష్యంతో విఐపి అక్షరాభ్యాస టోకెన్లను అధికంగా మంజూరు చేయడంతో సామాన్య భక్తులకు ఇక్కట్లు తప్పలేదు. అక్షరాభ్యాస పూజలకు రెండు గంటల సమయం పట్టడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. క్యూలైన్‌లో ఉదయం వరకే ఉచిత పాలు బిస్కెట్లు పంపిణీ చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు పాలు, బిస్కెట్లు సరఫరా చేయకపోవడంతో భక్తులు ఆలయ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆలయ అధికారులు ఊహించిన దానికంటే భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో చేసిన ఏర్పాట్లు సరిపోక భక్తులు ఇబ్బందుల పాలయ్యారు.

పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దంపతులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

అమ్మవారి జన్మదినం వసంత పంచమిని పురస్కరించుకొని మొదటి సరిగా అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ఆధ్వర్యంలో మగ్గంపై తయారు చేసిన పట్టు చీరలను మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్ మంగళ వాయిద్యాలు, భాజాభజంబజంత్రీల మధ్య ఆలయంలోని అర్చకులకు పట్టు వస్త్రాలను అందజేశారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేసి శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాలను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని అన్నారు. తిరుపతి తరహాలో యాదాద్రి ఆలయాన్ని రూ.400కోట్లకు పైగా ఖర్చు చేసి అభివృద్ధి చేశామని, బాసర ఆలయానికి రూ.50కోట్లు కేటాయించి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయ గర్భాలయ పనులను త్వరలో చేపడతామని, ఆలయాన్ని అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. వీరి వెంట సర్పంచ్ లక్ష్మణరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీద్రెల్లి పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, ఆలయ ఈఓ విజయరామారావు, ఆలయ చైర్మన్ శరత్ పాటక్ పాల్గొన్నారు. వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి, ఆధ్వర్యంలో బాసర ఎస్సై మహేష్, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఆలయంలో ప్రముఖుల పూజలు

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం సరస్వతిదేవి అమ్మవారిని పలువురు దర్శించుకుని పూజలు చేశారు. రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆదిలాబాద్ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నిర్మల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వీరికి ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

నామమాత్రపు ఏర్పాట్లు..భక్తులకు ఇక్కట్లు

బాసర క్షేత్రంలో నామమాత్రపు ఏర్పాట్లతో భక్తులకు ఇక్కట్లు తప్పలేదు. గురువారం వసంత పంచమి అమ్మవారి జన్మదినం కావడంతో భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము మూడు గంటల నుండి ఆలయంలో అక్షరాభ్యాస పూజలు ప్రారంభం కావడంతో క్యూలైన్‌లో బారులు తీరారు. ఆలయ ఉన్నత అధికారులు విఐపి పాసులు అధికంగా జారీ చేశారు. దీంతో విఐపి అక్షరాభ్యాస క్యూలైన్ ద్వారా వెళ్తే పూజలు త్వరగా జరుగుతాయని భక్తులు భావించారు. కాని ఈ క్యూలైన్‌లో ఉదయం నుండి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది. విఐపి క్యూలైన్‌లో భక్తులకు, చిన్నారులకు ఆలయ అధికారులు తాగునీరు, పాలు, బిస్కెట్లు పంపిణీ చేయలేదు. దీంతో భక్తులు ఆలయ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్సవాలకు ఆలయ అధికారులు ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో భక్తులు తరాలిరావడంతో అధికారులు భక్తులకు తగిన ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. భక్తులకు అందనంత దూరంలో బయో టాయిలెట్లను ఏర్పాటు చేయడంతో వాటి ఉపయోగం భక్తులకు కలగలేదు. ఆలయంలో మాస్టర్ ప్లాన్ పనులు ప్రారంభిస్తే తప్ప సమస్యలు దూరం కావని స్థానికులు, భక్తులు అభిప్రాయపడుతున్నారు.





పెండ్లి ఇంట్లో విషాదం

- గుండెపోటుతో వరుడు మృతి

నవతెలంగాణ-ఉట్నూర్



తెల్లారితే పెండ్లి జరిగి ఆనందంలో ఉండాల్సిన కుటుంబం విషాదంలో మునిగిపోయింది. వరుడు గుండెపోటుతో మృతి చెందడంతో ఇంట్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉట్నూర్ పట్టణంలోని అంగడి బజార్ ప్రాంతంలో రావుల శంకరయ్య, భూలక్ష్మి దంపతుల కుమారుడు రావుల సత్యనారాయణ(34)కు మెట్‌పల్లికి చెందిన యువతితో శుక్రవారం పెళ్లి జరగాల్సి ఉంది. పెళ్లికి సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కుటుంబ సభ్యులతో పాటు వరుడు పెళ్లి పనులు చూసుకొని భోజనం చేసి నిద్రపోయారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో సత్యనారాయణ మంచం పైనుంచి కిందపడి వాంతులు చేసుకున్నాడు. ఛాతిలో నొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపాడు. కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. అక్కడ వైద్యం అందిస్తుండగానే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తెల్లారితే భాజాభజంత్రీలు మోగాల్సిన ఇంట్లో చావు డప్పులు వినిపించాయి. వరుడి హఠాన్మరణంతో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.

న్యాయం కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పందించాలి

- శాలివాహన పవర్ ప్లాంట్ కార్మిక సంఘం విన్నపం



నవతెలంగాణ-మంచిర్యాల

శాలివాహన పవర్ ప్లాంట్ పవర్ పర్చేస్ అగ్రిమెంట్ సాధనలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యను కాంగ్రెస్ ఎమ్మెల్యేల ద్వారా వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించే విధంగా చేస్తానని ప్రేమ్‌సాగర్ రావు తెలపారు. కార్మికుల ఉద్యమానికి కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, కార్మికుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, శాలివాహన పవర్ ప్లాంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కుంటాల శంకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మరాజుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఆనందరావు, కార్యవర్గ సభ్యులు, అనుమల శ్రీనివాస్ సలహాదారులు ఎడ్ల శ్రీనివాస్ చెట్టి శ్రీనివాస్, కనుకుంట్ల సుధీర్ ,కర్ణ రాజన్న,అసరి రాజయ్య, ఎస్ తిరుపతి ఇసారపు శంకర్ దుర్గం తిరుపతి పాల్గొన్నారు.

పాఠశాల విస్తరణ భూదాతకు సన్మానం



నవతెలంగాణ-భీమారం

భూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలకు భూవిరాళం అందజేసిన దాత దరావత్ మంజనాయక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ శాలువాతో సన్మానించారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సర్పంచ్ వడ్లకొండ రమాదేవి, చెన్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భుక్య రాజ్‌కుమార్ నాయక్‌తో కలిసి ఆయను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఇదే దాత గతంలో స్కూల్ నిర్మాణం కోసం భూమిని అందించారని తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో మెరుగైన వసతులను కల్పించేందుకు ప్రభుత్వం 'మనఊరు మనబడి' కార్యక్రమం ప్రారంభించిందన్నారు. అందులో భాగంగా స్కూల్ ఆవరణ చుట్టు ప్రహరీ గోడను నిర్మిస్తుండగా, విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు స్కూల్‌ను ఆనుకొని ఉన్న భూమి నుంచి పాఠశాల ఆవరణం విస్తరణ కోసం కొంత భూమిని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ వడ్లకొండ మల్లేష్, ఉప సర్పంచ్ పేదం ధంకర్, భూక్య రాజేష్, సోదరి మల్లేష్, దరావత్ అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని చందునాయక్‌తండా గ్రామంలోని వివిధ పార్టీల నుండి 50 మంది నాయకులు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ వచ్చాకే గ్రామంలో అభివృద్ధి చూస్తున్నామని, ఇక నుంచి కేసీఆర్ వెంటే ఉంటామని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ పాలనలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. ప్రజలు, రైతుల సంక్షేమాన్ని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇంటికి నడిచి వస్తున్న కేసీఆర్ సంక్షేమాన్నే నమ్ముతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజారాం, గుడిహత్నూర్ మండల కన్వీనర్ బ్రహ్మానంద్, సర్పంచ్ అనిత, నాయకులు కవిందర్, సాయన్న, లక్ష్మణ్, అందే ప్రకాష్, విలాస్, భూతాయి-బి ఉప సర్పంచ్ సంతోష్ పాల్గొన్నారు.

అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం

భీమారం : గణతంత్ర దినోత్సవంతో పాటు వసంత పంచమిని పురస్కరించుకొని అంగన్వాడీ పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని వేపలబోడ అంగన్వాడీ సెంటర్‌లో చిన్నారుతో కలిసి ఎల్ఐసి ఏజెంట్ రేషవేణి శ్రీనివాస్ రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అవసరమయ్యే పలకలు, స్లేట్ పెన్సిల్ వంటి వస్తువులను అందజేశారు. అనంతరం వసంత పంచమి పురస్కరించుకొని చిన్నారులతో సరస్వతి ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించి, అక్షర అభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వప్న, తల్లిదండ్రులు, అంగన్వాడీ ఆయా పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

దాడికి పాల్పడ్డ ప్రయివేట్ వాచర్ అరెస్ట్

నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసీ గిరిజనుడిపై దాడికి పాల్పడ్డ ప్రయివేట్ వాచర్‌ను పోలీసులు 24గంటల్లోనే అరెస్ట్ చేసినట్టు సీఐ ప్రేమ్ కుమార్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని నాగల్‌కొండా గోండుగూడకు చెందిన కోవ లింబరావుపై దాడికి పాల్పడ్డ ప్రయివేట్ వాచర్ పెంట మోహన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. దాడి జరిగిన 24 గంటల్లోనే నిందితున్ని పట్టుకున్నట్టు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై మహేందర్ ఉన్నారు.

ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలను గురువారం చేపట్టారు. ముందుగా సరస్వతి దేవి, భరతమాత చిత్రపటాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు, చిన్నారులు సరస్వతి ప్రార్థన చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. పండితులు చిన్నారులచే శ్రీ అక్షరాన్ని రాయించి, వారితో అక్షరాభ్యాసాన్ని చేయించారు.



ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



లక్ష్మణచాందలో..

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ, ఎస్పీ ప్రవీణ్ కుమార్, జడ్పీ చైర్మెన్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్‌తో కలిసి జెండాను ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఆయా రంగాల సామాజిక కార్యకర్తలకు, అందజేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబు, జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ప్రవీణ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ గాంధీ పార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండాను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని కళాశాలలో, పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

లక్ష్మణచాంద: మండలంలోని ఆయా గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఊరురా మువ్వన్నెల జెండా ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ నసీరుద్దీన్, తహసీల్దార్ కవిత రెడ్డి, స్థానిక సర్పంచ్ ముత్యంరెడ్డి, బీఆర్ ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, జహీర్, సిరాజ్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ వెంకట్ రాజ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గోలి గంగాధర్, విలేకరులు జెడ్డి మహేష్, గుజ్జరి ఈశ్వర్, మూగ శేఖర్, తలారి ముత్యం, పోతుగంటి నరేష్, రాజేంద్రప్రసాద్, బట్టు రాజు, నాయకులు, అధికారులు, మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కడెం: 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంతో ఆయా గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు గ్రామపంచాయతీలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఎగువేశారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గజానన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ లింబాద్రి, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు,



కుభీర్‌లో..

పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఖానాపూర్ రూరల్ : 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అజ్మీర రేఖ శాం నాయక్, పోలీస్ స్టేషన్‌లో సీఐ అజయ్ బాబు, ప్రభుత్వ ఆస్పత్రిలో వంశీ మాధవ్, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ మహేందర్రెడ్డి, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీఓ సరిత, ఎంపీడీఓ కార్యలయంలో ఎంపీపీ మోహిద్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజమోహన్, ఎల్లపి సంఘం భవన ఆవరణలో ఆ సంఘం గౌరవాధ్యక్షుడు చింతపండు రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెంబి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, గ్రామపంచాయతీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా కవిత గోవింద్, జెడ్పీటీసీ జానుబాయి, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు నరేందర్, సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, ఉపసర్పంచ్ సప్నీల్ రెడ్డి, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

కుభీర్: మండలంలోని ఆయా గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోహియోద్దీన్ జెడ్పీటీసీ ఆల్కతాయి సంజయ్, మాజీ జెడ్పీటీసీ శంకర్ చవాన్, బీఆర్ ఎస్ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మాజీ మార్కెట్ చైర్మెన్ కందూర్ సంతోష్, ఎంపీడీఓ కవిరాజ్, ఏపీఎం రమేష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : మండలకేంద్రంతో పాటు అయా గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ, ఎంపీడీఓ సరోజ, తహసీల్దార్ కార్యాలయంలో సంతోష్ రెడ్డి, ఎంఆర్సీలో ఎంఈఓ మధుసూధన్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కృష్ణాసాగర్ రెడ్డి, ఉన్నత పాఠశాలలో విద్యాసాగర్, ఎఎంసీలో కార్యదర్శి భూమన్న, సొసైటీల్లో చైర్మెన్లు నారాయణరెడ్డి, మాణిక్‌రెడ్డి, అడెల్లి ఆలయ కార్యాలయంలో ఈఓ రంగు రవి కిరణ్ గౌడ్, అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ప్రజా ప్రతినిదులు సరస్వతి పూజచేసి సాంఘిక శాస్త్ర ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఎఎంసీ చైర్మెన్ ఆశ్రిత శ్రీనివాస్ రెడ్డి, అడెల్లి ఆలయ చైర్మెన్ అయిటి చందు, బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవ్ రావు, గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, ఎంపీటీసీ పద్మ వీరయ్య పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో గురువారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ అధికారులతో కలిసి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఏవో అరుణ, జైవంత్, ఎంవీఐలు రామారావు, భిక్షపతి, చంద్రశేఖర్, ప్రదీప్ గౌడ్, మహేష్, సురేష్, జిల్లా టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, రినికుంట్ల రవీందర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మహిత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చించుఘాట్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మహిత స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి రాజు మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక ధారుఢ్యం



నార్నూర్‌లో..

పెంపొందుతుందని అన్నారు. మానసికంగా ధృడంగా ఉన్నప్పుడే మనం బాగా చదువగలమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ కుమ్ర శ్యామ్‌రావు, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, గ్రామ పటేల్ రాజు, వీటీడీఏ ప్రెసిడెంట్ పరశురాం, మహితా స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ ఆదర్శ్, మహిత ప్రతినిధి రాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు మండలంలోని వాయిపేట్, ఫకీర్ నాయక్ తండ, రాంపూర్, సుంకిడి, రాయిగూడ, సొంపల్లి, పొన్న, పోచంపల్లి, కన్నపూర్ తదితర గ్రామాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సురేష్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం సంతోష్, ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు ఆశీల దత్తు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్మద పెంటన్న, బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో అధ్యక్షులు గోర్బాండ్ బాలాజీ, అమూల్, షేక్ ఇమామ్‌లు జెండావిష్కరణ చేశారు.

ఇచ్చోడ: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, వివిధ సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను తహసీల్దార్ రాథోడ్ మోహన్ సింగ్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ చౌహన్ సునీత, ఎంపీడీఓ కార్యాలయంపై ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ గణేష్, అగ్నిమాపక కార్యాలయం వద్ద రామారావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాల, కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఎంపీటీసీ శివకుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ లోక శిరీష్ రెడ్డి పాల్గొన్నారు.

జైనథ్: మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్, జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ లింగారెడ్డి హజరయ్యారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాఘవేంద్రరావు నాయకులతో కలిసి జాతీయ నాయకులకు చిత్రపటాలకు పూలమాలలువేసి, త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమాల దేవన్న దేవన్న, ఉపసర్పంచ్ రాకేష్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి, డీటీ రాజేశ్వరి పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ చౌహాన్ రాధ, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ ప్రమోద్‌రెడ్డి, ప్రాథమిక సహకార సంఘంలో చైర్మెన్ మేకల వెంకన్నతో పాటు గ్రామపంచాయతీలలో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, కళాశాలల్లో, పాఠశాలల్లో మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళు లర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మల్లెపూల నర్సయ్య, ఎంపీపీ జయశ్రీ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తలమడుగు: మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, ఎంపీటీసీ చంటి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్, ఎస్‌ఎంసీ చైర్మెన్ నేతుల గంగన్న, రైతుబంధు నాయకుడు గోక జీవన్‌రెడ్డి, ప్రకాష్, కాంగ్రెస్ మండల కన్వీనర్ రాజేశ్వర్, మైనార్టీ నాయకుడు రఫీ, మండల



ఖానాపూర్‌లో..

ఎస్సీ సెల్ నాయకులు అశోక్, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: 74వ గణతంత్ర దినోత్సవాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముంజం సోము, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పుష్పలత, మేజర్ జీపీలో సర్పంచ్ కొరెంగా గాంధారి, జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం గోపాల్‌సింగ్, తిలావత్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై డీ.సునీల్‌తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో, పార్టీ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ఉట్నూర్: 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పంద్రా జైవంత్ రావ్, వైస్ ఎంపీపీ బాలాజీ, ఆయా శాఖల అధికారులు, పార్టీ నాయకులు, జర్నలిస్టులు మల్లేష్, జావిద్, రాజేందర్, సలాం ఆఫారీ, అశోక్ పాల్గొన్నారు.

నార్నూర్: 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పాటు ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో కళాశాలలో సర్పంచులు కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కనక మోతుబాయి, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దుర్వా లక్ష్మణ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రేమ్ కుమార్, ఎస్సై మహేందర్, ఐకేపీలో ఏపీఎం రమేష్, ఎంఆర్సీలో ఎంఈఓ అశన్న, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రమేష్‌తో పాటు వివిధ శాఖలో శాఖల అదికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీటీసీ అబేదా ఖానం, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ అధ్యక్షులు యూసుఫ్ ఖాన్, నాయకులు కరీమ్ ఖాన్, షేక్ సత్తార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాంసి: 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు మొదట పోలీస్ స్టేషన్‌లో ఎస్సైలు దనూశ్రీ, రాధిక, జెండా ఆవిష్కరించగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం చేశారు. గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు, తాంసి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జీ డాక్టర్ వన్నెల అశోక్ జెండా ఆవిష్కరించారు. ఆయా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షులు, తహసీల్దార్ కార్యాలయంలో మహేంద్రనాథ్, శ్రీదేవి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రవీందర్, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ రవీందర్, పీఏసీఎస్ కార్యాలయంలో సీఈఓ కేశవ్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓలు శ్రీనివాస్, భూమయ్య, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు రాజు, సుధాకర్, ఎంపీపీ రత్నా ప్రభ సంతోష్ ఉన్నారు.



సారంగాపూర్‌లో..

కేంద్రం రైతుల హామీలను అమలు చేయాలి

- ఏఐకేఎస్‌సీసీ ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో ర్యాలీ



నవతెలంగాణ-నిర్మల్

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్, జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి అన్నారు. గురువారం ఏఐకేఎస్ సీసీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో గాంధీపార్క్ నుండి అంబేద్కర్ విగ్రహం మినీ ట్యాంక్ బండ్ వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, గిట్టుబాటు ధరల కోసం పార్లమెంట్‌లో చట్టం చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు ఇవ్వాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి గిరిజనలకు హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. రైతుల రుణాలను మాఫీ చేయాలని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలన్నారు. రైతులకు వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి ఆర్. రామలక్ష్మణ్, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు గోపి, నర్సయ్య, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు వెంకటేష్, ఏఐఎస్‌బీ రాష్ట్ర కార్యదర్శి జే. రాహుల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఇప్ప లక్ష్మణ్, కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, టి. ముత్తన్న, బి.సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు, ఎం.జాన్‌పాల్ టి. దేవేందర్, చిట్యాల శంకర్, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ డి.పోశెట్టి, రైతు సంఘం నాయకులు బోసు భూమన్న, భీమ్‌రావు చందే, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎస్ అరవింద్, సీపీఐ నాయకులు రమేష్, పాల్గొన్నారు.

మహిళలు అన్నివిధాల అభివృద్ధి సాధించాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మహిళలు సమాజంలో హర్థికంగా, కుటుంబ పోషణతో పాటు అన్ని విధాల అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోస్ట్‌మెట్రిక్ బాలికల వసతి గృహ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబంలో మహిళ ఆర్థికంగా బలపడితే ఆ కుటుంబం మొత్తం బలపడుతుందని అన్నారు. మహిళలు సమాజంలో అర్థికంగా ఎదగాలి అంటే చదువు చాలా అవసరమని అందుకే సీఎం కేసీఆర్ మహిళ అభ్యున్నతికి చదువుతో పాటు సంక్షేమ రంగంలో కూడా పెద్ద పీటవేస్తూ, మహిళ సాధికారత కోసం సీఎం అనేక పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్, ఈఈ భీంరావ్, ఏటీడీఓ సౌజన్య, మండల కన్వీనర్ రాజారాం, గుడిహత్నూర్ మండల కన్వీనర్ బ్రహ్మానంద్, జడ్పీటీసీ నర్సయ్య ఎంపీటీసీ తిరుమల, సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ విలాస్, నాయకులు సాయన్న, లక్ష్మణ్, అందే ప్రకాష్, బీసీ సెల్ అధ్యక్షులు అంకుష్, యూత్ అధ్యక్షులు శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయి చైతన్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-ఖానాపూర్

గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే రేఖనాయక్, మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్‌తో కలిసి పారిశుధ్య కార్మికులకు దుస్తువులు పంపిణీ చేశారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయకుండా విధులను నిర్వహించాలని అన్నారు.

మోడీ హయాంలో గ్రామీణ సాంప్రదాయక క్రీడలకు పెద్దపీట

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మవాల మండలంలోని వాఘాపూర్ గ్రామ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షులు పాయల్ శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని కుమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అంతరం ఆయన మాట్లాడుతూ భారత గ్రామీణ క్రీడలు యువకుల శారీరక ధృఢత్వాన్ని పెంచుతూ వారిని మానసికంగా ధృఢపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలాధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు



నవతెలంగాణ-గుడిహత్నూర్

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా గురువారం మండలానికి చెందిన పలువురు ఉద్యోగులు ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్నారు. గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రహమాన్ ఖాన్, షీటీం ఇన్‌చార్జిగా ఉన్న మహిళా హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ హర్షవర్ధన్ శ్రీవాత్సవ చేతులు మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వీరిని మండల అధికారులు, ప్రజలు అభినందించారు.

ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసు అధికారులకు 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి. గురువారం స్థానిక ఎస్పీ క్యాంపు కార్యాలయం పోలీసు ముఖ్య కార్యాలయం జిల్లా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పథకం, అతి ఉత్తమ సేవా పథకాలను అవార్డు గ్రహీతలకు అందించారు. ఇందులో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ మేకల రాధా, తలమడుగు ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ జయశ్రీ, ఇంద్రవెల్లి కానిస్టేబుల్ కే.రామారావు, నార్నూర్ పీఎస్ కానిస్టేబుల్ సిహెచ్ రాంసింగ్,లకు ప్రధానం చేశారు అతి ఉత్తమ సేవా పథకాలను అందుకున్న అవార్డు గ్రహీతలు ఏఎస్ఐ ఇచ్చోడ జె లింభాజీ, హెడ్ కానిస్టేబుల్ ట్రాఫిక్ జి.సత్యనారాయణ,హెడ్ కానిస్టేబుల్ అదిలాబాద్ టుటౌన్ బి సజన్‌లాల్, హెడ్ కానిస్టేబుల్ ఆసిఫాబాద్ ఎస్ బాలాజీ, జె రామారావు కానిస్టేబుల్ తాంసి వీరికి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. అదేవిధంగా ఈ సంవత్సరాన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిఐ స్థాయి నుండి హోంగార్డు స్థాయి వరకు 60 మంది అధికారులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా దేశంలోని అత్యంత సురక్షితమైన జిల్లాలలో ఐదవ స్థానాన్ని సంపాదించడానికి జిల్లా పోలీసులు ప్రతి ఒక్కరూ చేసిన కృషిని కొనియాడారు.

గిరిజనుల అభివృద్ధే ఐటీడీఏ లక్ష్యం

- ఐటీడీఏలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజనుల అభివృద్ధే ఐటీడీఏ లక్ష్యమని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏటీడబ్ల్యూఏసీ చైర్మెన్ కనక లక్కేరావుతో కలిసి పీఓ వరుణ్ రెడ్డి, ఐటీడీఏ అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఓ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ నిరంతరంగా కృషి చేస్తుందన్నారు. ఐటీడీఏ పరిధిలోని 38 మండలాల్లో గిరిజన విద్యార్థుల అభివృద్ధికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, గిరిజనలు క్రీడల్లో రాణించేందుకు క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. ఉన్నత విద్యలో రాణించేందుకు ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహిస్తున్నమన్నారు. 3వ తరగతి, 9వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని, అక్షర జ్యోతి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను, ఉమ్మడి జిల్లాలోని 38 మండలాల్లో ప్రభుత్వ ఆస్పత్రిలలో వైద్యులను నియమించి వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఉట్నూర్ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు ప్రసవ సమయంలో ఇబ్బందులు వడుతున్నా సమయంలో అత్యావసరంగా ఆపరేషన్ చేయడం ప్రారంభించామని అన్నారు. అలాగే రక్తహీనత నివారణకు గిరి పోషణ, కేసీఆర్ కిట్‌లను అందించడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఐటీడీఏ ద్వారా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన పలు ప్రభుత్వ ఉద్యోగాలకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న ఐటీడీఏ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జనరల్ భీంరావ్, ఈఈ భీంరావ్, అధికారులు పాల్గొన్నారు.



www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శుక్రవారం 27 జనవరి 2023

బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరుగు పోటీలు

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

బాల్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పరిధి బొక్కలగుట్ట గ్రామంలో 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం 1500మీ పరుగు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ గ్రామాల నుండి సుమారు 60 మంది యువకులు పాల్గొన్నారు. ఈ పోటీని బొక్కలగుట్ట గ్రామంలోని రైతు వేదిక నుండి మొదలై బరుస్యముక పర్వతం వరకు పోటీని నిర్వహించారు. పోటీలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి బుద్దె కార్తిక్ (మంచిర్యాల) రూ.5016, రెండో బహుమతి క్రాంతి కుమార్ (మందమర్రి) రూ.2016, మూడో బహుమతి జరుపుల లక్ష్మణ్(పులిమడుగు) రూ.వెయ్యి పదహార్లు మందమర్రి జడ్పీటీసీ వేల్పుల రవి నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు కోఆర్డినేటర్ బలికొండ కిషన్, మండల వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సర్పంచ్ బొలిశెట్టి సువర్ణ, ఉప సర్పంచ్ సామల శ్రీనివాస్, (పిఏసిఎస్) వైస్ చైర్మన్ మాడ విక్రం గౌడ్ పాల్గొన్నారు.

నేడు పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్

నవతెలంగాణ-భీమారం

పెంపుడు కుక్కలలో వాతావరణ మార్పులతో సోకే వివిధ వ్యాధుల నిరోధకానికి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఉచితంగా అందజేస్తున్నట్టు మండల పశువైద్యాధికారి రాకేష్ శర్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా వింత వ్యాధుల భారిన పడుతున్న కుక్కలతో కనిపిస్తున్న సందర్భంగా, ఈ వ్యాధి పెంపుడు కుక్కలకు సోకకుండా ఉండేందుకు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. నేటి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మండల పశువైద్య శాలలో ఉచిత శిబిరం ద్వారా టీకాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పెంపుడు కుక్కల యజమానలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

సింగరేణిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి ఏరియాలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి సీఎం కార్యాలయంలో, ప్రగతి మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పెరేడ్‌లో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, సేఫ్ సెక్యూరిటీ సిబ్బంది, వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల గౌరవ వందనం జీఎం స్వీకరించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన అధికారులకు, ఉద్యోగులకు, మార్చి ఫస్ట్‌లో గెలుపొందిన వారికి, సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఆర్కే7 గనిపై ఇన్‌చార్జి మేనేజర్ రవిశంకర్, ఫిట్ సెక్రటరీ మెండే వెంకటి, శ్రీరాంపూర్ ఉపరితల గనిపై ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తంరెడ్డి, హెచ్ఎంఎస్ కార్యాలయంలో ఏరియా కార్యదర్శి తిప్పారపు సారయ్య జెండాను ఆవిష్కరించారు.

దేశాభివృద్ధికి సింగరేణి తోడ్పాటు : సీఎండీ శ్రీధర్



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సంస్థ దేశాభివృద్ధికి తన వంతుగా బొగ్గు, థర్మల్ విద్యుత్తును అందిస్తోందని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం సింగరేణి భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా మరో ఐదేండ్లలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు పోతుందని పేర్కొన్నారు. గత ఏడాది రూ.26 వేల కోట్ల టర్నోవర్ సాధించిన సింగరేణి సంస్థ ఈ ఏడాది 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో రూ. 34 వేల కోట్ల టర్నోవర్ సాధించే దిశగా దూసుకుపోతుందని పేర్కొన్నారు. భారతదేశం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న నేపద్యంలో ప్రతి ఏడాది 7 నుండి 10 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని, దీనికి అనుగుణంగా బొగ్గుకు డిమాండ్ పెరుగుతుందని పేర్కొన్నారు. ఇది సింగరేణి సంస్థకు సదవకాశమని, దీనిని దృష్టిలో పెట్టుకుని రానున్న ఐదేండ్లలో పది కొత్త ప్రాజెక్టులను ప్రారంబించడానికి సంస్థ సిద్దమైందని తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా మరో మూడు సంవత్సరాల్లో విదేశీ బొగ్గు దిగుమతులకు స్వస్తి పలకాలని యోచిస్తున్న నేపద్యంలో కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండియా, సింగరేణి వంటి ప్రభుత్వ సంస్థలకు 1200 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించిందని తెలిపారు. వీటితో పాటు కొన్ని ప్రైవేటు సంస్థలక కూడా కొత్త బొగ్గు బ్లాక్‌లను కెటాయించడం జరిగిందని, పర్యవసానంగా రానున్న కాలంలో బొగ్గు మార్కెట్‌లో ప్రైవేట్ బొగ్గు ఉత్పత్తిదారులతో కొంత పోటీ పరిస్థితులు నెలకొంటాయిని అభిప్రాయపడ్డారు. ఈ సంధర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికైన సీనియర్‌లా ఆఫీసర్ కొలిశెట్టి కౌశల్‌ను, సెక్యూరిటీ గార్డ్ రామకృష్ణను ఘనంగా సన్మానించారు.

రాజ్యాంగ రక్షణకు అందరూ ఉద్యమించాలి

- స్వేచ్ఛ జేఏసీ సదస్సులో వక్తల పిలుపు

నవతెలంగాణ-మంచిర్యాల

అంబేడ్కర్ అందించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని ప్రతిష్టించాలనే రీతిలో మతోన్మాద శక్తులు కుట్రలు చేస్తున్నాయని వివిధ సామాజిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. స్వేచ్ఛ జేఏసీ మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన చర్చావేదికలో వారు పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో రెండు వేల ఏళ్లుగా అమలులో ఉన్న మనుస్మృతిని రద్దు చేసిన అంబేద్కర్ రాజ్యాంగం దేశంలోని మనుషులందరికీ సమాన హెూదా మొదటిసారిగా కల్పించిందని ఆయా సంఘాల నాయకులు పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు సమానత్వాన్ని అందించిన సంక్షేమ రాజ్యాంగాన్ని క్రమక్రమంగా మనువాదులు బలహీన పరుస్తున్నారని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో విధులు నిర్వహిస్తున్న టీచర్‌ను స్కూలు నుండి ఊరేగింపుగా తీసుకెళ్లి అవమానించిన నిందితులను శిక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని బహుజనులు ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర నాయకురాలు అందె మంగ, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎడ్ల కిష్టయ్య, సీఐటీయూ నాయకులు రంజిత్ కుమార్, ప్రజాస్వామిక ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీమన్నారాయణ, ఐఎఫ్‌టీయూ నాయకులు లాల్ కుమార్, తిరుపతి, దళిత-బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనకరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఈజ్‌గాం సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తు పనుల నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు సిర్పూర్(టి) మండలంలోని లోనవెల్లి సబ్‌స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఇర్ఫాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నలుగురు పేకాట రాయళ్ల అరెస్టు

నవతెలంగాణ-సిర్పూర్(టి)

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిర్పూర్ ఎస్సై డీకొండ రమేష్ అన్నారు. గురువారం మండలంలోని భూపాలపట్నం గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా నలుగురు పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్నట్టు ఎస్సై పేర్కొన్నారు. వారి వద్ద నుండి రూ.2010 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసినట్టు తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రంలో గర్వించదగ్గ అభివృద్ధి

- ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్
- ఘనంగా 74వ గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రత్యేక రాష్ట్రంలో జిల్లాలో గర్వించదగ్గ అభివృద్ధి జరిగిందని ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన 74 గణతంత్ర వేడుకలకు అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్ పాయి, ఎస్పీ సురేష్ కుమార్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పద్మశ్రీ అవార్డు గ్రహీత కనకరాజులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడం ఎంత ముఖ్యమో పరిపాలన విధి విధానాల రూపకల్పన కూడా అంతే ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఎంతోమంది గొప్పవాళ్లు తమ మేధాశక్తితో భారతదేశానికి భవిష్యత్తు దిశా నిర్దేశం చేశారని కొనియాడారు. వారి ఆశయాలను కొనసాగిస్తూనే అదే స్పూర్తితో భారతీయులంతా ముందుకు సాగాలన్నారు. జిల్లా అభివృద్ధి విషయానికి వస్తే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి మరింత అవుతుందని దానిలో జిల్లా ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. 2025లో గణతంత్ర దేశంగా అవతరించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని నిర్వహించే వేడుకలు నాటికి జిల్లా మరింత ఉన్నత స్థితిలోకి వెళుతుందని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు పక్కాగా అమలు చేస్తున్నట్లు వివరించారు. రాజ్యాంగ స్పూర్తితో యువత ముందుకు సాగాలని మంచి సంకల్పంతో రూపొందించిన రాజ్యాంగ లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ నాయకులు పటాలకు నివాళులర్పించి, జాతీయ జెండా ఎగురవేశారు. వేడుకలు అనంతరం మేదరుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన వెదురు వస్తువుల ప్రదర్శనశాలను సందర్శించి వివిధ రకాల వస్తువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాజేశ్వర్ జడ్పీటీసీలు నాగేశ్వరరావు, సంతోష్, ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

- జాతీయ జెండా ఎగురవేసిన మంచిర్యాల కలెక్టర్ భారతి హోళికేరి



నవతెలంగాణ-మంచిర్యాల

గణతంత్ర వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భారతి హెూలీ కేరి జాతీయ ఆవిష్కరించగా ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. సంస్కృతిక కార్యక్రమాల్లో జరిగిన పోటీల విజేతలకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందజేశారు. డీసీపీ అఖిల్ మహాజన్, జిల్లా పరిషత్ చైర్మన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వాడవాడల్లో మువ్వన్నెల జెండా

దేశ గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పెంట రాజయ్య జండా ఆవిష్కరించగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించారు.





కాసిపేటలో..

ఆసిఫాబాద్‌లో ఉత్తమ ఉద్యోగులు వీరే..



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలు జిల్లాలో వివిధ విభాగాల్లో ఉత్తమంగా పనిచేసిన ఉద్యోగులకు ఆసిఫాబాద్ కలెక్టర్ రాహుల్ రాజ్ తో పాటు మిగతా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. 31 విభాగాలలో 70 మందికి ప్రశంస పత్రాలు అందజేశారు.

జిల్లా అధికారులల్లో జిల్లా ప్రణాళిక అధికారి రవీందర్ ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. పోలీసు విభాగంలో ఏఎస్పీ అచ్చేశ్వరరావు, కాగజ్‌గర్ డీఎస్పీ కరుణాకర్, వాంకిడి సీఐ శ్రీనివాస్, మహిళా ఎస్సై సోనియా, ఏఎస్ఐలు పోశెట్టి, గంగారం నాయక్, హెడ్ కానిస్టేబుల్ నెహ్రూ, పోలీస్ కానిస్టేబుల్లు శేషురావు, వెంకటేష్, ప్రకాష్, మహేందర్, సతీష్, తిరుమన్ అందుకున్నారు. రెవెన్యూ విభాగంలో తిర్యాని తహసీల్దార్ అనంతరాజ్, కలెక్టరేట్ సూపర్డెంట్ కె.రమేష్, కలెక్టర్ ఓఎస్డి జె.రమేష్, సిబ్బంది నవీన్ కుమార్, రాజులు ఉన్నారు. జిల్లా పరిషత్ నుండి ఎంపీడీవో అబ్దుల్ నజ్రుల్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఎంపీపీ అసిఫాబాద్ రామకష్ణ ప్రసాద్, సూపరిండెంట్ రామచందర్, జూనియర్ అసిస్టెంట్ వసంత్, ఆఫీస్ సిబ్బంది సాయిసుజాత, నవీన్ కుమార్, ప్రణాళిక శాఖ నుండి జయభాస్కర్, సిద్ధార్థ, వ్యవసాయ శాఖ నుండి శంకర్, జిల్లా పౌర సంబంధాల శాఖ నుండి పాషాఖాన్, రవాణా శాఖ నుండి ఎంవిఐ సంతోష్, గిరిజన సంక్షేమ శాఖ నుండి భీంకిరణ్, జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్ విభాగం నుండి ఏఈ మహమ్మద్ గౌస్ మొయినాదీన్ ఖాద్రి, శ్రీధర్, ఎస్సీ అభివద్ధి శాఖ నుండి చందన, మైనార్టీ శాఖ నుండి పుష్పలత, విద్యాశాఖ నుండి భరత్, నందుకుడ, వైద్య శాఖ నుండి డాక్టర్ వినయ్, స్టాఫ్ నర్స్ జ్ఞానేశ్వరి, సిబ్బంది శివ, పుష్పలత, స్వరూప, మత్స్య శాఖ నుండి మధుకర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ నుంచి అజీముద్దీన్, విద్యుత్ శాఖ నుండి సాయికిరణ్, చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ నుండి శారద, పంచాయతీరాజ్ శాఖ నుండి ప్రసాద్, ఆరిఫ్, రమేష్, శివయ్య, గ్రామీణ అభివద్ధి శాఖ నుండి కష్ణమూర్తి, శ్రీదేవి, రాజు, ఉదయ్ కుమార్, లత, మహిళ శిశు సంక్షేమ శాఖ నుండి గీతాంజలి, శోభబాయి, ఎస్సీ సంక్షేమ శాఖ నుండి శేషగిరిరావు, సాయిదీపక్, తెలంగాణ సాంస్కతి సారథి సభ్యులైన బాపు, తిరుపతి, సమ్మయ్య, మోహన్ నాయక్, సోమశేఖర్, పురుషోత్తం, మారుతి, శిరీష, వెన్నెల, కషి విజ్ఞాన కేంద్రం నుండి రాజేశ్వరనాయక్, శివకష్ణ, బ్యాంకింగ్ రంగం నుండి రాజేశ్వర్, నరేష్, మిషన్ భగీరథ ఇంట్రా మనోహర్, గ్రిడ్ నుండి సాయికిరణ్, సామాజిక కార్యకర్త విభాగంలో దేవర వినోద్ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం నుండి మహమ్మద్ నిజాముద్దీన్, పశుసంవర్ధక శాఖ నుండి పద్మ ఉత్తములుగా ఎంపికయ్యారు.



మురిసిన మువ్వన్నెల జెండా

కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఆయా జిల్లా కేంద్రాల్లో నిరాడంబరంగా జరిగినా మండల కేంద్రాలు, గ్రామాల్లో మాత్రం ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల ఉన్నతాధికారులు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు డా.బీఆర్.అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. మండల స్థాయి అధికారులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. మండల, గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, ఆయా కుల సంఘాల భవనాల వద్ద గణతంత్ర వేడుకలను నిర్వహించారు.



కౌటాలలో..



హాజీపూర్‌లో..



భీమారం పోలీస్‌స్టేషన్‌లో..



నస్పూర్‌లో..



రామకృష్ణాపూర్‌లో..



ఆసిఫాబాద్‌లో..



దహెగాంలో..

వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించాలని వినతి

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని గిరిజన గ్రామాలలో వ్యవసాయానికి త్రీఫేజ్ కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం తుమ్మల్‌పాడ్, ధర్మసాగర్ గ్రామాలకు చెందిన రైతులు ఉట్నూర్‌లోని ఐటీడీఏ కార్యాలయంలో పిఓ వరుణ్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.



గిరివికాసం పథకం కింద గిరిజన రైతులకు న్యాయం చేయాలని, వ్యవసాయ బోర్లను, సబ్సిడీలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పిఓను కోరారు. అలాగే తమ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లచ్చింపూర్(బి) ఉప సర్పంచ్ గోవర్ధన్, ధర్మసాగర్ మాజీ సర్పంచ్ జాదవ్ బిక్కు, రవీందర్ పాల్గొన్నారు.

పత్తి క్వింటాల్ ధర రూ.12వేలు నిర్ణయించాలి

ఆసిఫాబాద్ : క్వింటాల్ పత్తి ధర రూ.12వేలుగా నిర్ణయించాలని ఎంపీపీ మల్లికార్జున్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రకృతి ప్రకోపంతో దిగుబడి తగ్గి ఇప్పటికే రైతులు నష్టాల్లో ఉన్నారని, దీనికి తోడు రోజురోజు ధర తగ్గడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయడంతో పాటు కనీస ధర రూ.12వేలుగా నిర్ణయించాలని కోరారు. రైతులకు అండగా ఉండి పోరాడుతామని తెలిపారు. విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ సుంకరి మంగపెంటయ్య, సర్పంచులు భీమేష్, బాబురావు, శ్రీనివాస్ నాయకులు నిసార్, అహ్మద్ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ మున్సిపాలిటీపై 'ఆశలు'

- బడ్జెట్ సమావేశాలపైనే అందరి చూపు
- రాజంపేట ప్రత్యేక జీపీగా జీఓ విడుదల



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా నూతన జిల్లాగా ఆసిఫాబాద్‌ను ఏర్పాటు చేసినప్పటికీ మున్సిపాలిటీగా మారకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించినప్పటికీ 1/70 చట్టం పరిధిలో ఉండడం పాలనాపరమైన ఇబ్బందులతో గవర్నర్ అనుమతి అవసరమైంది. దీంతో మున్సిపాలిటీగా ప్రకటించి మూడున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. తాజాగా నాయకుల ఒత్తిడితో ప్రభుత్వం 1/70 చట్టం అమల్లో ఉన్న రాజంపేటను జీపీగా మార్చడానికి సంబంధించిన జీవో విడుదల చేసింది. పాలకవర్గం లేక ప్రత్యేక అధికారుల పాలనలో అటు మున్సిపాలిటీ కాకుండా ఇటు గ్రామపంచాయతీ కాకుండా కొనసాగుతున్న ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా మారాలంటే రానున్న బడ్జెట్ సమావేశాల్లో రాజంపేట కొత్త గ్రామ పంచాయతీగా గుర్తిస్తూ గెజిట్ విడుదల చేయాలి.

జిల్లా కేంద్రం నుంచి జీపీగా రూపాంతరం

1913 నుంచి 1940 వరకు జిల్లా కేంద్రంగా కొనసాగిన ఆసిఫాబాద్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాల పునర్విభజనలో భాగంగా రెండోసారి కుమురం భీం జిల్లా పేరుతో జిల్లా కేంద్రంగా ఏర్పడింది. నిజాం కాలంలో జిల్లా కేంద్రంగా వెలుగొందిన ఆసిఫాబాద్ 1940లో జిల్లా కేంద్రం ఆదిలాబాద్‌కు తరలిపోయింది. అయితే జిల్లా కేంద్రం తరలిపోయినప్పటికీ 1961 వరకు పురపాలక కేంద్రంగా కొనసాగింది. ఆ తర్వాత కాగజ్‌నగర్‌ను మున్సిపాలిటీగా మార్చడంతో ఆసిఫాబాద్ పట్టణాన్ని మేజర్ గ్రామ పంచాయతీగా మార్చారు. తాజాగా 2019లో ప్రభుత్వం ఆగస్టు 2న నూతన మున్సిపాలిటీగా ఆసిఫాబాద్ ప్రకటించడంతో 56 సంవత్సరాల తర్వాత మున్సిపాలిటీ గా రూపుదిద్దుకునే అవకాశం పొందింది.

మరోసారి ఆశలు

2019లో ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించిన తర్వాత జిల్లా కేంద్రంలో సంబరాలు నిర్వహించారు. అయితే అవి మున్సిపాలిటీ బోర్డు వరకు మాత్రమే పరిమితమయ్యాయి. తాజాగా ప్రభుత్వం రాజంపేటను ఆసిఫాబాద్ నుండి తొలగిస్తూ ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు కోసం జీవో విడుదల చేసి దీనికి సంబంధించి బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక తీర్మానం చేసి గెజిట్ విడుదల చేయాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 3 నుండి జరిగే బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారిస్తే ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పాటుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయి ప్రజల ఆశలు నెరవేరే అవకాశం ఉంది.

మున్సిపాలిటీగా మారితే..

ప్రస్తుతం ఆసిఫాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో రాజంపేట, జనకాపూర్, వైఎస్ఆర్‌నగర్, ఆర్ఆర్ కాలనీ వరకు విస్తరించి ఉంది. రాజంపేట నూతన గ్రామ పంచాయతీగా ఆవిర్భవిస్తే ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి విస్తరించిన ప్రాంతంతోపాటు జూబ్లీ మార్కెట్, టిఆర్‌నగర్, పొట్టి శ్రీరాములు చౌక్ వరకు ప్రధాన రహదారితోపాటు రాజంపేట ప్రాంతంలోకి రానుంది. దీంతో ఆసిఫాబాద్ ముఖచిత్రం మారుతుంది.

రాజంపేటకు ఆదాయం అధికం

రాజంపేట నూతన గ్రామపంచాయతీగా మారిన తర్వాత ప్రస్తుతం ఉన్న కూరగాయలు, చేపల మార్కెట్‌తో పాటు అనేక కమర్షియల్ ప్రాంతాలు రాజంపేట పరిధిలోకి రానున్నాయి. దీంతో ఆసిఫాబాద్‌తో పోలిస్తే రాజంపేట ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి ప్రత్యేకంగా మార్కెట్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఏమైనా మున్సిపాలిటీగా మారితే ప్రస్తుతం ఉన్న ఆదాయం కంటే కొంత తగ్గే అవకాశం ఎక్కువగా ఉంది.

మున్సిపాలిటీగా మారితేనే అభివృద్ధి : ఆశిస్, వ్యాపారస్తుడు



ఆసిఫాబాద్ పట్టణాన్ని మున్సిపాలిటీగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది. ఇప్పటికైనా ఒక ముందడుగు పడడం శుభసూచకం. మున్సిపాలిటీగా మారితే జిల్లా కేంద్రంలో అభివృద్ధి సాధ్యమవుతుంది.

గిరిజనుడిపై చేసుకున్న అధికారులపై చర్య తీసుకోవాలి



నవతెలంగాణ-ఉట్నూర్

నార్నూర్ మండలం నాగల్‌కొండలో బుధవారం గిరిజనుడిపై చేయి చేసుకున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సెడ్మకి రామారావు డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుడు కోవ లింబారావ్ పొయ్యి కట్టెల కోసం అడవికి వెళ్లిన క్రమంలో అటవీశాఖ అధికారులు కొట్టి గాయపర్చారని పేర్కొన్నారు. గిరిజనుడిని చితికబాదిన అటవీ శాఖ అధికారులను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్‌లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో అటవీ అధికారులు దౌర్జన్యం చేయడం సరికాదన్నారు. అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఐటీడీఏ, అటవీ శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు ఆత్రం కాశీరాం, నాయకులు అర్క ఆనంద్ కుమార్, ఆత్రం తుకారాం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు పడాల సంజీవ్, అనుచరులు దాదాపు 100 మంది బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, డిసిసి అధ్యక్షురాలు సురేఖ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమ పార్టీ అని, పదవిలో లేకున్నా ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. రాయల్ గార్డెన్ దగ్గర రిటైర్డ్ కార్మికుల కోసం కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.

ప్రెస్‌క్లబ్ భవన ఆధునీకరణ కోసం భూమిపూజ



నవతెలంగాణ-లక్ష్మణచాంద

ప్రెస్‌క్లబ్ భవన ఆధునీకరణ కోసం గురువారం భూమి పూజ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులను ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అడ్వాల పద్మరమేశ్, జడ్పిటిసి ఓస రాజేశ్వర్, తహసీల్దార్ కవితారెడ్డి, డిప్యూటి తహసీల్దార్ గంగాధర్, ఎంపిడిఓ మోహన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొరిపెల్లి క్రిష్ణారెడ్డి, సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కో అప్షన్ సభ్యులు సిరాజుద్దీన్, విడిసి చైర్మెన్ రాజేశ్వర్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు గోలి గంగాధర్, నాయకులు ఈటెల శ్రీనివాస్, కల్లెడ భూమన్న, జహీరొద్దీన్, పాత్రికేయులు జడ్డి మహేశ్, గుజ్జారి ఈశ్వర్, పోతుగంటి నరేష్, ఆడెపు పోశెట్టి, కర్ణపండుగల రాజు, టి.ముత్యం, మూగ శేఖర్ పాల్గొన్నారు.

దుర్గానగర్‌లో విద్యార్థులకు షూస్ పంపిణీ



నవతెలంగాణ-అదిలాబాద్‌టౌన్

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. దుర్గానగర్ వార్డు కౌన్సిలర్ ఉష్కం రఘుపతి, ఆర్యన్ మహారాజ్ వారి ఆధ్వర్యంలో వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు షూస్ పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి పిల్లల చదువులకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో లంక శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

29న సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సమావేశం

నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్

సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సమావేశం 29న జిల్లా కేంద్రంలోని బంజారా భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రామారావ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి బంజారా నాయకులు హాజరు కావాలని కోరారు. ఆ రోజు నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక ఉంటుందని తెలిపారు.

సీఐ, వైద్యాధికారికి ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ - వాంకిడి

జిల్లా కేంద్రంలో నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలకుగాను సీఐ శ్రీనివాస్, వైద్యాధికారి ఉప్రె వినయ్‌కు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ సురేష్‌కుమార్ అవార్డులు అందజేశారు. అవార్డు అందుకున్న సీఐ, వైద్యాధికారికి పలువురు అభినందనలు తెలిపారు.

కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

- మెడికల్ రిప్రజెన్‌టేటివ్స్ సంఘం డిమాండ్

నవతెలంగాణ-మంచిర్యాల

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త లేబర్ కోడ్‌లను రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెన్‌టేటివ్స్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి సదానంద చారి మాట్లాడుతూ మందులపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేధించాలని కోరారు. బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి 5 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వరంగ ఫార్మా కంపెనీలను పునరుద్ధరించాలని, రూ. 26వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ ఆర్ రాజేశం మాట్లాడుతూ ఫిబ్రవరి 23, 24న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రమేష్‌గౌడ్, వావిలాల సంతోష్, మొలుమూరి రామక్రిష్ణ, బండి మహేందర్, మెడికల్ రిప్రజెన్‌టేటివ్స్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

సమావేశం సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష



కార్యదర్శులుగా కుమార్, సాగర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మహేందర్, రామక్రిష్ణ, కోశాధికారిగా రమేష్‌గౌడ్, సంతోష్, వెంకటేశ్ గౌడ్ ఎన్నికయ్యారు.

ప్రజల ఐక్యతకు కాంగ్రెస్ కృషి



నవతెలంగాణ-జన్నారం

దేశ ప్రజల మధ్య ఐక్యతను కాంగ్రెస్ పార్టీ పెంపొందిస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని రాంపూర్, జన్నారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. ప్రజల మధ్య ఐక్యతను పెంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రుణమాఫీ హామీలు అమలు చేయలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో నిరుద్యోగం, నిత్యావసరాల ధరలు రెట్టింపయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గొర్లకుంట ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసిఉల్లా, బీసీ సెల్ అధ్యక్షులు బొంతల లక్ష్మణ్, బీరవేని రాజన్న, ఏఐటీయూసీ అధ్యక్షులు పోడేటి శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు ఉప్పు కొమురయ్య, యువజన నాయకులు ఇమ్రాన్, ప్రవీణ్, ప్రశాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

తలమడుగు : గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో విధులు నిర్వర్తిస్తున్న కాడే స్వామి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.10వేల విలువ గల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. దేశంలో ఎంతోమంది పేద విద్యార్థులకు చదువుపై ఆసక్తి ఉన్నా చదువు కొనలేక మధ్యలోనే ఆపేస్తున్నారని తెలిపారు. ఆర్థిక స్థితి బాగున్నవారు ముందుకొచ్చి పేద విద్యార్థుల చదువుల కోసం సాయం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ నేతుల గంగన్న, ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్, ఉపాధ్యాయులు మురళీ, వినోద్‌రెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలి



నవతెలంగాణ-తాండూర్

కాపు సంఘ భవనం, క్రీడా మైదానానికి స్థలం కేటాయించాలని ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి కోరారు. గురువారం వారు తహసీల్దార్ కవితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అధిక జనాభా గల మున్నూరు కాపు భవన నిర్మాణానికి అనువైన స్థలం కేటాయించాలని కోరారు. భవనం లేకపోవడం వల్ల సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. కాపు సామాజిక వర్గంలో ఎక్కువ శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలున్నాయని వివాహ సమయాల్లో ప్రైవేటు ఫంక్షన్ హాళ్లను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. అదేవిధంగా మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా క్రీడా మైదానానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. క్రీడా మైదానం లేకపోవడం వల్ల క్రీడాకారులు, యువకులు, సింగరేణి రిటైర్మెంట్ కార్మికులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా క్రీడాకారులకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ మైదానాలు, అనువైన వసతులు లేక ఆటల్లో రాణించలేకపోతున్నారని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా క్రీడా మైదానానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరారు. వారి వెంట ఉపాధ్యక్షుడు నారాయణ, ఎంపీటీసీ శంకర్, పెరిక రజిత రాజన్న, మాసాడి శ్రీరాములు ఉన్నారు.

ప్రార్థన కోసం సౌండ్ సిస్టం విరాళం

నవతెలంగాణ-భీమారం

పాఠశాల విద్యార్థుల ప్రార్థన కోసం సౌండ్ సిస్టంను విరాళంగా అందజేసినట్టు పాఠశాల హెచ్ఎం కైలాష్ తెలిపారు. గురువారం గణతంత్ర వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలకు జై భీం నేతకాని సంఘం మండల అధ్యక్షుడు దుర్గం రాజు వైర్‌లెస్ సౌండ్ బాక్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ఈ మైక్ సెట్ అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదివాసీపై దాడి చేసిన అటవీ సిబ్బందిపై చర్య తీసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నార్నూర్ మండలంలోని గోండుగూడ గ్రామానికి చెందిన కోవ లింబారావుపై దాడి చేసిన అటవీ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ డిమాండ్ చేశారు. దాడిలో తీవ్రంగా గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న లింబారావును పార్టీ నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారి వెంట న్యాయవాది పెందూర్ ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, ఎస్టీ సెల్ చైర్మన్ సెడ్మకి ఆనంద్‌రావ్ ఉన్నారు.

నార్నూర్ : మండలంలోని నాగల్‌కొండ గ్రామపంచాయతీ గోండుగూడెంకు చెందిన కోవ లింబారావ్‌పై బుధవారం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దాడి చేయడంతో గాయాల పాలైన ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఆయనను జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వైద్యుడితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ఆయన వెంట డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అహ్మద్ ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ-నేరడిగొండ

యువకులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని బొందిడి గ్రామంలో యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు బలిరాం జాదవ్, కాంగ్రెస్ నాయకుడు ఆడే గజేందర్, యూత్ సభ్యులతో టాస్ వేయించి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికోల్లాసం కల్గుతుందన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సృజన్, వైస్ ఎంపీపీ మహేందర్, కుమారి ఎంపిటిసి చంద్రశేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

బడి అభివృద్ధి పనులకు భూమిపూజ



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని చందునాయక్‌తండా జిల్లా పరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.43 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో లేని వసతులు నేడు స్వరాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో సాధించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రం విద్య, వైద్యంలో ఎన్నో రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచిందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పోస్ట్‌మెట్రిక్ బాలికల వసతి గృహానిన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీడీ దిలీప్ కుమార్, మండల కన్వీనర్ రాజారాం, సర్పంచ్ అనిత, నాయకులు అందే ప్రకాష్, బ్రహ్మానంద్, డా.అంకుష్, ప్రకాష్, సాయన్న, విలాస్, లక్ష్మణ్, భూతాయి-బి ఉప సర్పంచ్ సంతోష్ పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని సాలెగూడ యూత్ క్రికెట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గాదవేని మల్లేష్‌తో కలిసి ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంజం వినోద్, కాంట్రాక్టర్ అబ్దుల్లా, నిసార్, ముషీర్, సాలం, చాపిడి సురేష్, సతీష్, శ్రీనివాస్, రాజు, అజీత్ పాల్గొన్నారు.



ఉత్తమ సేవలకు ప్రశంసలు







ఆదిలాబాద్‌లో ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మెన్





అధికారుల సేవలకు అవార్డులు



నిర్మల్‌లో ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్, జడ్పీ చైర్‌పర్సన్, ఎస్పీ



